రైతు సోదరులకు నమస్కారం

ప్రస్తుత కరోనా మహమ్మారి మనకు మరియు మన నుండి ఇతరులకు సోకకుండా ఉండుటకు మన పొగాకు కొట్టాలలో మరియు గోదాములలో తీసుకొనే తగు జాగ్రత్తలు

- ప్రస్తుత పరిస్థితులలో ఆరు అడుగుల దూరం తో ఆరోగ్యం- స్వీయ నిర్బంధంతోనే కరోనా నుండి రక్షణపొందగలము
- ఆహార భద్రత మరియు రైతు శ్రేయసు దృష్ట్యా వ్యవసాయ రంగంను దేశ వ్యాప్త లాక్ డౌన్ నుండి మినహాయింపు ఇచ్చారు కాబట్టి వ్యవసాయ పనులలో వ్యక్తి కి వ్యక్తి మధ్య ⚡ఆరు అడుగుల⚡ భౌతిక దూరం పాటించి కరోనా వ్యాప్తిని అరికట్టాలి.
- రైతులు అత్యవసర వ్యవసాయ పనులను మాత్రమే ఇప్పుడు చేయాలి.
- ఇంటి నుండి బయటకి వెళ్ళేటపుడు తప్పనిసరిగా మాస్క్ ను ధరించాలి.
- సాధ్యమైనంత మేరకు ఆటో ప్రయాణం, గుంపులుగా ప్రయాణం చేయకూడదు.
- చేతులతో కళ్ళు,ముక్కు మరియు నోటిని తరచూ తాకకూడదు.
- స్వీయ నిర్బంధం పాటించటం, మాస్కులను, శానిటైజర్,చేతులు కడుక్కోవటం వంటి ప్రాథమిక నివారణ చర్యలతో కరోనా నుండి రక్షణ పొందవచ్చు
- పని వేళలలో ఎక్కువ సార్లు మంచి నీళ్ళు తాగాలి. ఒకరు వాడిన బాటిల్ ఇంకొకరు వాడకుండా జాగ్రత్త వహించాలి
- మంచి నీళ్ళు తాగే ముందు, టీ తాగే ముందు మరియు అన్నం తినే ముందు చేతులను సబ్బు లేదా హ్యాండ్ వాష్ తో మోచేతి వరకు శుభ్రం చేసుకోవాలి.
- పొగాకు గ్రేడింగ్ చేసేటప్పుడు కనీసం మూడు నుండి ఆరు అడుగుల భౌతిక దూరం పాటించాలి.
- దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు ఇతరులకు దూరంగా ఉండి, చేతి రుమాలు లేదా మోచేతిని అడ్డుపెట్టుకోవాలి.
- పొగాకు రైతులను కోవిడ్19 వైరస్ వ్యాప్తి నిరోధంలో భాగంగా పొగాకు అమ్మకాలు నిలుపుదల చేసిన సందర్భముగా, రైతులు తమ దగ్గర ఉన్న పొగాకు మండెలు, బేళ్లు పాడవకుండా మండెలలో ఉన్న పొగాకు తేమ శాతమును బట్టి సాధ్యమయినంత ఎక్కువ సార్లు తిరగ వేయాలి.
- ఈ సమయంలో భౌతిక దూరంలో కూలీలను ఉంచి,బేళ్లు చిన్నవిగా 100 నుండి120 కిలోల మధ్యలో కట్టేటప్పుడు చేతులకు గ్లోవ్స్ మరియు పూర్తిగా కప్పి ఉంచే బట్టలను ధరించాలి.
- కొట్టాలలో మరియు గోదాములలో బేళ్లు నిల్వ చేసేటప్పుడు బేళ్లు నేలకు ఆనకుండా బేళ్ల క్రింద కర్రలు (గుంజలు లేదా ఎత్తు రాళ్ళులాంటివి) పెట్టి బేళ్ల క్రింద కూడా గాలి వెళ్లేలా చేయ్యాలి.

వ్యవసాయ కార్యక్రమాల పై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు జారీ చేసిన ఉత్తర్వులు

(తేదీ: 5-4-2020)

సున్నితమైన కోతలు మరియు విత్తనాలు నాటే కార్యక్రమాలను ఉద్దేశించి, రాష్ట్ర ప్రభుత్వం సామాజిక దూరాన్ని కొనసాగిస్తూ వ్యవసాయం / ఉద్యాన కార్యక్రమాలకు కొన్ని మినహాయింపులను అనుమతించింది.

అవి ఏమనగా:

- వ్యవసాయ/ఉద్యానవన కార్యక్రమాలను మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే చేయవలెను.
- వ్యవసాయ/ ఉద్యానవన కూలీలను మధ్యాహ్నం 1 గంట వరకు అనుమతించాలి.
- వ్యవసాయ/ ఉద్యానవన కూలీలు భౌతిక దూర ప్రమాణాలను పాటించాలి.
- వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు మరియు రీపర్స్ యొక్క కదలికపై ఎటువంటి పరిమితులు లేవు.
- వ్యవసాయం / ఉద్యాన ఉత్పత్తుల కదలికలపై ఎటువంటి పరిమితులు లేవు.
- ఎరువులు, పురుగుమందులు మరియు విత్తనాల కదలికపై ఎటువంటి పరిమితులు లేవు.
- ఆక్వా ఫీడ్, విత్తనంతో పాటు జంతువులకు పశుగ్రాసం కదలికపై ఎటువంటి పరిమితులు లేవు.
- అన్ని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను మధ్యాహ్నం 1 గంట వరకు తెరిచి ఉంచాలి. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకాణాల విక్రియలులో సామాజిక దూర నిబంధనలు మరియు ఇతర జాగ్రత్తలను సక్రమంగా పాటించాలి.
- వ్యవసాయ / ఉద్యానవన ఉత్పత్తుల సేకరణకు గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ ఉద్యానవన సహాయకులు సౌకర్యాలు కల్పించాలి. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర గురించి ప్రచారం చేయాలి మరియు నష్టం వాటిల్లకుండా తగు జాగర్తలు తీసుకోవాలి.
- గిట్టుబాటు ధర కన్నా బాగా తక్కువ ధరలకు అమ్మకాలు జరిగితే, వెంటనే 1907 టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలి.

TELUGU

కోవిడ్-19 కారణంగా లాక్ డౌన్ సమయంలో రైతులకు మరియు వ్యవసాయ రంగానికి సంబంధించిన వ్యవసాయ మార్గదర్శకాలు

వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు సంబంధించిన కార్యక్రమాలను యధావిధిగా కొనసాగించడానికి భారత ప్రభుత్వము కొన్ని ముఖ్యమైన మార్గదర్శకాలు* జారీ చేయడం జరిగింది. రైతుల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని వాటిని క్రింద తెలియజేయడం జరిగింది.

వ్యవసాయ మరియు అనుబంధ కార్యక్రమాలు లాక్ డౌన్ నుండి మినహాయించబడినవి*

i. పశువైద్యశాలలు
ii. వ్యవసాయ ఉత్పత్తులను సేకరించే కేంద్రాలు, కనీస మద్ధతు ధర కార్యకలాపాలతో సహా
iii. మార్కెట్ కమిటీల ద్వారా నడుపబడే వ్యవసాయ మార్కెట్లు లేదా రాష్ట్ర ప్రభు త్వాల ద్వారా ఆమోదించబడిన మార్కెట్లు
iv. రైతులు మరియు వ్యవసాయ కూలీల ద్వారా నిర్వహించే వ్యవసాయ పనులు
v. వ్యవసాయ యంత్రాలను సరఫరా చేసే కస్టమ్ హైర్ సెంటర్లు
vi. ఎరువులు, పురుగు మందులు మరియు విత్తనాల ఉత్పత్తి మరియు ప్యాకేజింగ్ యూనిట్లు
vii. వ్యవసాయంలో కోతలు మరియు నాటుకు/ విత్తేందుకు అవసరమైన యంత్రాలను అనగా కంబైన్డ్ హార్వెస్టర్లు మరియు ఇతర వ్యవసాయ/ ఉద్యాన పరికరాలు రాష్ట్రాల లోపల మరియు అంతరాష్ట్ర రవాణా
viii. వ్యవసాయ యంత్ర పరికరాలు మరియు యంత్రాల విడి భాగాలకు సంబంధించిన షాపులు (తయారు చేసే కంపెనీలతో సహా), అలాగే మరమ్మత్తు చేసే షాపులు తెరిచే వుంటాయి.
ix. ట్రక్కులు మరమ్మత్తు చేసే షాపులు జాతీయ రహదారులపై ముఖ్యంగా పెట్రోల్ మరియు డీజల్ షాపులు దగ్గరగా ఏర్పాటు
x. తేయాకు పరిశ్రమ, నాటడంతో సహా, 50శాతం వరకు కూలీలను వుపయోగించి

*మార్గదర్శకాలు (i నుండి vii) కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ద్వారా విడుదలైన నెం. 40-3/2020-డిఎం-I(ఎ) తేది: 24, 25, మరియు 27 మార్చి, 2020 అదనంగా చేర్చిన క్లాజ్ లు 2,4,5 – మరియు 6 లలో ఇవ్వబడిన మినహాయింపులు , మార్గదర్శకాలు (viii నుండి x) కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ద్వారా విడుదలైన నెం. 40 -3/2020- డిఎం-I(ఎ) తేది: 24 మార్చి, 2020 ప్రకారం 4వ సంబంధిత సమాచారాన్ని క్రోడీకరించిన మార్గదర్శకాలు.

ఈ మినహాయింపులు రైతులకు అవసరమైన అన్ని కారకాలు లభ్యమవ్వడం ద్వారా ఎటువంటి కష్టం లేకుండా వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు సంబంధించిన కార్యక్రమాలు లాక్ డౌన్ సమయంలో నిరాటంకంగా నిర్వహించడానికి వెసులుబాటు కలిగిస్తుంది.

భారత ప్రభుత్వం వారి విధాన పరమైన మార్గ నిర్దేశకాలను అనుసరించి వివిధ మంత్రిత్వ శాఖలు మరియు రాష్ట్రాల శాఖలు అమలు చేయవలసిన మార్గదర్శకా లు వ్యవసాయ మరియు అనుబంధ కార్యకలాపాలు కొనసాగేలా జారీ చేయబడినది.

<u>రైతులకు సూచనలు:</u>

<u>పంట కోత మరియు నూర్పిడి:</u>

కోవిడ్-19 ప్రబలిన ఈ సందర్భంలో, రబీ పంటలు కోత దశలో ఉన్నాయి. కోత మరియు కోత తరువాత మార్కెట్ కు తరలింపు అనేవి సమయానుకూలంగా జరుపవలసినవి కావున తప్పని సరి. కానీ, రైతులు తప్పని సరిగా వ్యాధి వ్యాప్తిని నివారించేలా తగు జాగ్రత్తలు మరియు రక్షణ చర్యలు తీసుకొవాలి. సులభమైన విధానాలైన సామాజిక దూరం పాటించడం, తరచు సబ్బుతో చేతులు కడుక్కోవడం, మాస్కులు ధరించడం, రక్షణ దుస్తులు ధరించడం, వ్యవసాయ పరికరాలు మరియు యంత్రాల శుభ్రత, పని చేసే వారి రక్షణ మరియు సామాజిక దూరం ప్రతీ కార్యక్రమంలో క్షేత్రాలలో పాటించడం తప్పనిసరి.

- కోత పరికరాలైన కంబైన్డ్ హార్వెస్టర్లు రాష్ట్రాలలో మరియు రాష్ట్రాల వెలుపల నుండి రవాణాకు అనుమతించబడినవి. తగు రక్షణ చర్యలు వాటి రిపేరు మరియు వినియోగం సమయంలో పాటించాలి.
- మొక్కజొన్న, అపరాలు మరియు మిరప పంటల కోత సమయం ఆసన్నమైంది.
- అన్ని వ్యవసాయ ఉత్పత్తులు అనగా ధాన్యం, పండ్లు, కూరగాయలు, గ్రుడ్లు, చేపలు కోత/పట్టే సమయంలో పనిచేసే అందరూ తప్పని సరిగా వ్యక్తిగత శుభ్రత మరియు సామాజిక దూరం పాటించాలి.
- కోత సమయంలో 4-5 అడుగుల దూరం ఒక భాగంగా గుర్తించి ఒక్కొక్కరు, ఒక్కొక్క భాగంలో పని చేసేలా చేయడం ద్వారా వ్యవసాయ కూలీల మధ్య సరియైన సామాజిక దూరం ఉండేలా చూడవచ్చు.
- పొలాలలో పనిచేసే ప్రతి ఒక్కరు తప్పని సరిగా మాస్కులు ధరంచడం మరియు నిర్దేశిక సమయంలో చేతులు సబ్బుతో కడుక్కోవడం తప్పనిసరిగా పాటించాలి.
- విశ్రాంతి తీసుకునే సమయంలో, భోజన సమయంలో, పంటను ఒక దగ్గరకు చేర్చే సమయంలో బండ్లలోనికి ఎత్తే సమయంలో మరియు దించే సమయంలో ఒకరికొకరు 3-4 అడుగుల దూరం తప్పని సరిగా పాటించాలి.
- సాధ్యమైనంత వరకు వ్యవసాయ పనులను అవసరాన్ని బట్టి విభజించి చేయడం ద్వారా ఒకే రోజు ఎక్కువ మంది కూలీలను పెట్టకుండా నివారించాలి.

- వ్యవసాయ పనులకు తెలిసిన వారిని మాత్రమే వినియోగించడంతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిని విచారించి తగు జాగ్రత్తలు పాటించాలి.
- వీలైనంత వరకు యంత్రాలను వినియోగించాలి, అవసరం మేరకు మాత్రమే వ్యవసాయ కూలీలను యంత్రాలతో పాటు వినియోగించాలి.
- అన్ని రకాల యంత్ర పరికరాలను క్షేత్రంలో వాడకానికి ముందు వాడే సమయంలో పూర్తిగా శుభ్రపరచాలి. అన్ని రవాణా వాహనాలు, సంచులు మరియు ఇతర ప్యాకింగ్ సామాగ్రి శుభ్రపరచాలి.
- పంటను కోత అనంతరం చిన్న చిన్న కుప్పలుగా 3-5 అడుగుల దూరంలో పోగుచేయడం ద్వారా కుప్పకు ఒకరి చొప్పున నిలబడి ఇతర కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలి.
- వేరుశనగ మరియు మొక్కజొన్న త్రెషర్లు వంటి యంత్రాలను ఒక రైతునుండి ఇంకొక రైతుకు మార్పిడి చేసుకునేటప్పుడు శుభ్రం చేసి వినియోగించాలి, ముఖ్యంగా యంత్రంలో తరచూ ముట్టుకునే భాగాలను సబ్బుతో విధిగా శుభ్రం చేయాలి.

<u>పంట కోత అనంతరం, నిల్వ మరియు మార్కెటింగ్:</u>

- పంటను ఎండబెట్టేటప్పుడు, నూర్పిడి, తూర్పార పట్టడం, శుభ్రం చేయడం, గ్రేడింగ్, ప్యాకింగ్ వంటి కార్యక్రమాలు చేసే టప్పుడు మాస్కులు ధరించడం ద్వారా శ్వాస సంబంధమైన ఇబ్బందులు రాకుండా నియంత్రించవచ్చు.
- ధాన్యాలు, చిరుధాన్యాలు, అపరాల వంటివి గృహ/ క్షేత్రస్థాయిలో నిల్వ ఉంచేటప్పుడు సరిగా ఎండబెట్టాలి. నిల్వకొరకు పాత గోనె సంచులను వాడడం వలన పురుగు వ్యాపిస్తుంది కనుక గోనె సంచులను 5 % వేప ద్రావణంలో ముంచి ఎండబెట్టి వినియోగించాలి.
- పంటను క్షేత్రస్థాయిలో నిల్వకు తగినన్ని గోనె సంచులను వినియోగించాలి లేదా దగ్గరలోని కోల్డ్ స్టోరేజీలు/ గోదాములు/ గిడ్డంగులు వినియోగించి సరియైన ధర వచ్చిన తరువాత అమ్మేట్టు చర్యలు చేపట్టాలి.
- రైతులు పంటను లోడింగ్ చేసేటప్పుడు, రవాణా సమయంలో, మార్కెట్లలో అమ్మేటప్పుడు మరియు ఆక్షన్ ప్లాట్ ఫారంల వద్ద తగు వ్యక్తిగత సంరక్షణ చర్యలు పాటించాలి.
- విత్తన ఉత్పత్తి చేసే రైతులు పంటను విత్తన కంపెనీలకు రవాణా చేయడానికి తగు పత్రాలు చూపి రవాణా చేసుకోవచ్చు. విధిగా తగు సంరక్షణ చర్యలు చేపట్టాలి మరియు వారినుండి నగదు పోందే విషయంలో జాగ్రత్తలు పాటించాలి.
- విత్తన శుద్ధి/ప్యాకింగ్ ప్లాంట్లు మరియు రాష్ట్రాల మధ్య విత్తన రవాణాకు అనుమతించబడినది. దీని ద్వారా ఖరీఫ్ సాగుకు అవసరమైన విత్తనాల కొరత లేకుండా చూడడం అత్యంత ఆవశ్యం.
- కూరగాయలైన టమాట, కాలీఫ్లవర్, ఆకుకూరలు, తీగజాతి కూరగాయలు వంటివి నేరుగా మార్కెటింగ్ చేసే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలి.

ఎదుగుదల దశలో ఉన్న పంటలు:

- రబీ వరి గింజ పాలు పోసుకునే దశలో ఉన్న దక్షిణాది రాష్ట్రాలలో మెడ విరుపు తెగులు అధికంగా నష్టపరిచే అవకాశం ఉంది. కావున అవసరమైన శీలీంద్ర నాశినులను రైతులు పిచికారి చేయాలి.
- వరి కోతల సమయంలో అకాల వర్షం వస్తే 5 % ఉప్పు నీటి ద్రావణాన్ని పిచికారి చేయడం ద్వారా మొలక రాకుండా నివారించాలి.
- మామిడి వంటి ఉద్యాన పంటలలో తోటలలో పోషకాల పిచికారి సస్యరక్షణ చర్యలు చేపట్టే సమయంలో కారకాల వినియోగం, కలపడం, వేయడంలో సంరక్షణ చర్యలను పాటించాలి మరియు పరికరాల కడగడం వంటివి పాటించాలి.
- వరి పొలాలలో వేసవి పంటగా అపరాలు సాగు చేసే ప్రాంతాలలో తెల్లదోమకు సరియైన యాజమాన్యం పాటించడం ద్వారా పల్లాకు తెగులును నివారించాలి.

భారత దేశ ప్రజలకు మన గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సప్తపది సూచనలు

తేది : 14-4-2020

1 మన ఇళ్ళలో ఉన్న పెద్దవాళ్ళను కరోనా నుంచి కాపాడుకోవాలి

2 లాక్ డౌన్ ను, సామాజిక దూరాన్ని పాటించాలి.ఇంటిలో తయారుచేసుకున్న మాస్క్ లను ఎల్లవేళల ధరించాలి

3 ప్రతి ఒక్కరూ రోగ నిరోధక శక్తి ని పెంచుకోవాలి

4 ప్రజలు ఆరోగ్య సేతు యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలి

5 సాధ్యమైనంతవరకు పేదలను, అన్నార్తుల ను ఆదుకోవాలి

6 సంస్థలో సహోద్యోగుల పట్ల కరుణ, దయ చూపించాలి

7 డాక్టర్లు, సఫాయి కార్మికులు, పోలీసులు పట్ల గౌరవం చూపించాలి

తెలుగు లో ఆరోగ్య సేతు యాప్ డౌన్లోడ్ చేసుకునే విధానం (https://www.mygov.in/aarogya-setu-app/) or (https://www.youtube.com/watch?v=QV9B1jv62ak)

పత్రికా ప్రకటన - 4

ఒంగోలు,

తేదిः 18.04.2020

విపత్తు సమయంలో రైతులను ఆదుకోవడానికి యుద్ధప్రాతిపదికన పొగాకు వేలం కేంద్రాలను తెరవాలని పొగాకు బోర్డ్ అధికారులు, కంపెనీల యజమానులను జిల్లా కలెక్టర్ డా.పోల భాస్కర్ ఆదేశించారు. పొగాకు కొనుగోళ్లపై నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా శనివారం స్థానిక ఎన్.టి.ఆర్ కళాక్షేత్రంలో పొగాకు బోర్డు అధికారులు, కంపెనీయజమానులతో ఆయన సమావేశం నిర్వహించారు.

క్లిష్టమైన పరిస్థితులలో వ్యవసాయ రంగాన్ని ఆదుకోవలసిన అవసరం వుందని కలెక్టర్ చెప్పారు. రైతులు పండించిన పొగాకు పంటను కొనుగోలు చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పర్యావరణ విపత్తు చట్టం ప్రకారం రైతుల సంక్షేమం కోసం జిల్లాలో ఒంగోలు -2, టంగుటూరులోని 2 వేలం కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. సంక్షోభంలో వున్న రైతులకు ఊరట కల్పించడానికి పొగాకు కొనుగోళ్లు చేపట్టాలన్నారు. ఇందుకోసం ఆయా కంపెనీలు ముందుకు రావాలని ఆయన సూచించారు. వేలంలో పాల్గొనకుండా రైతులను ఇబ్బంది పెట్టాలని ఆయా కంపెనీలు ప్రయత్నిస్తే వాటిని బ్లాక్‌లిస్ట్‌లో పెడతామని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం జిల్లాలో 10 వేలం కేంద్రాలు వుండగా మార్చి 21వ తేదిన లాక్‌డౌన్‌తో పొగాకు కొనుగోళ్లు నిలిచాయన్నారు. జిల్లాలో 82.44 మిలియన్ కేజిల పొగాకు పండిందని, 3.64 మిలియన్ కేజిల పొగాకును ఆయా కంపెనీలు కొనుగోలు చేశాయని పొగాకు బోర్డు ప్రాంతీయ మేనేజర్ కలెక్టర్‌కు వివరించారు. వేలం కేంద్రాల్లో సుమరుగా 30 కంపెనీల బయ్యర్లు పాల్గొంటారని, అన్ని వేలం కేంద్రాల్లో 400 మంది ఉద్యోగులు, రైతులు, కూలీలు రావడానికి అనుమతి ఇవ్వాలని ఆయన కోరారు.

వ్యవసాయ రంగాన్ని గాడిలో పెట్టి రైతులకు ఆశలు చిగురించేలా వారి ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ చెప్పారు. రైతులనుంచి పొగాకు కొనుగోలు చేయడానికి బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం, రవాణా వాహనాలకు ప్రత్యేక అనుమతులు, బయ్యర్లకు అనుమతులు ఇస్తామని ఆయన తెలిపారు. బోర్డు అధికారులు ప్రణాళికలు రూపొందించి ఆదిశగా పనిచేయాలని ఆయన సూచించారు. పొగాకు బోర్డులో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. పొగాకు రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రకాశంభవనంలో ప్రత్యేక సెల్ ఏర్పాటుచేస్తున్నామని ఆయన వివరించారు. వేలం కేంద్రాల వద్ద ఖచ్చితంగా భౌతిక దూరం పాటించాలని, తగు జాగ్రత్త చర్యల కోసం వైద్య సిబ్బందిని కేటాయిస్తామని ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ జి.ఉమామహేశ్వరరావు, ఇండియన్ టొబాకో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చినబాబు, ఐ.టి.సి, జి.పి.ఐ, పోలిశెట్టి, ఏ.ఓ.ఐ, ప్రగతి, మారుతి కంపెనీల ప్రతినిధులు, రైతు నాయకులు మారెడ్డి సుబ్బారెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

(సహాయ సంచాలకులు, సమాచార పౌర సంబంధాల శాఖ, ఒంగోలు వారిచే జారీచేయడమైనది.)

కరోనా వైరస్ వ్యాప్తిని ఎదుర్కోవటానికి పొగాకు రైతులు పాటించవలసిన జాగ్రత్తలు

🔥 *రైతు సోదరులు ప్రస్తుతం పొగాకు గ్రేడింగ్, బేళ్లు కట్టడం, రవాణా వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు మరియు ఆక్షన్ కేంద్రాలకు వెళ్తున్నారు. ఇవన్నీ శ్రమతో కూడుకున్నవి మరియు కరోనా వైరస్ సంక్రమణను సులభంగా వ్యాప్తి చేసే విషయంలో ప్రమాదాలను కలిగిస్తాయి. అందుకోసం క్రింద వివరించిన జాగ్రత్తలు తీసుకోవాలి * 🔥

☞ గ్రేడింగ్ చేసే వాళ్ళు తప్పనిసరిగా మాస్కు ధరించాలి. చేతులు శుభ్రంగా కడుక్కోమని చెప్పాలి.

☞ బేళ్లు లోడ్ చేయడానికి మరియు రవాణా చేయడానికి తగిన వ్యక్తిగత భద్రతా చర్యలు తీసుకోవాలి

☞ ఆక్షన్ కేంద్రాలకు గుంపులు గా ఒకే వాహనం లో కాకుండా, సాధ్యమైనంతవరకు వేర్వేరుగా వెళ్ళాలి

☞ ఆక్షన్ కేంద్రాలలో సామజిక దూరం తప్పనిసరిగా పాటించాలి

☞ మాస్కు లేదా కర్చీఫ్ మొఖానికి అడ్డుగా పెట్టుకోవాలి

☞ శానిటైజర్ తో కాని సబ్బు తో కాని చేతులు శుభ్రం చేసుకుంటూ ఉండాలి. అలానే తోటి రైతు సోదరులకు అవగాహన కలిపించాలి

☞ ఇంటి నుండి తెచ్చుకున్న వాటర్ బాటిల్ ను మాత్రమే ఉపయోగించి వీలైనంత తరచుగా శుభ్రమైన నీరు త్రాగాలి

రైతు సోదరులకు నమస్కారం

☞ వర్షాలు పడుతున్నందు వలన పచ్చి రొట్ట పంటలు ఐనటువంటి జనుము (ఎకరాకు 20 కిలోలు), జీలుగు (ఎకరాకు 20 కిలోలు), ఉలవలు (ఎకరాకు 5-6 కిలోలు) గాని విత్తుకోవాలి

☞ బోడు/మల్లె ఎక్కువగా ఆశించిన ముందు పొలాలకు ఎర పంటలు అయిన పెసర లేదా నువ్వులు లేదా మొక్కజొన్న వేసుకోవాలి. ఈ పంటలు వేసుకుంటే రబి పొగాకు పంట లో బోడు ఉదృతిని తగ్గించుకోవచ్చు

ఉత్తర కోస్తా తేలిక నేలల్లో, ప్రస్తుతం పొగాకు నారుమడులలో నల్లకాడ తెగులు ఎక్కువగా వ్యాపిస్తున్నందువలన రైతులు క్రింద వివరించిన సలహాలు పాటించగలరు

☞ 1) 0.2 శాతం కాపర్ ఆక్సీ క్లోరైడ్ (బ్లైటాక్స్) ను (10 లీ. నీటికి 20 గ్రా. చొప్పున) లేక ఫినామిడాన్ + మాంకోజెబ్ (సెక్టిన్) (10 లీ నీటికి 30 గ్రా) పొగాకు విత్తిన 25 రోజుల తరువాత పిచికారీ చేయాలి (లేదా)

☞2) 0.2 శాతం మెటలక్సిల్ + మాంకోజెబ్ (రిడోమిల్) (10 లీ. నీటికి 20 గ్రా) పిచికారీ చేయవచ్చును

ఉత్తర కోస్తా తేలిక నేలల్లో, ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలు వలన పొగాకు నారుమడులలో మాగుడు తెగులు, నల్లకాడ తెగులు (లీఫ్ బ్లయిట్) ఎక్కువగా ఉన్నది కావున రైతులు క్రింద వివరించిన సలహాలు పాటించగలరు

☞1) బోర్డో మిక్సర్ 0.4 శాతం (40 గ్రా కాపర్ సల్ఫేట్ + 40 గ్రా సున్నం 10 లీ. నీటి లో కలిపి) రోజ్ కేన్ తో డ్రెంచింగ్ చేసుకోవాలి. అన్నిటికంటే ఇది చాలా బాగా ఈ తెగుళ్లను అరికడుతుంది. (లేదా)

☞2) ఫినామిడాన్ + మాంకోజెబ్ (సెక్టిన్) (10 లీ నీటికి 30 గ్రా) పొగాకు విత్తిన 25 రోజుల తరువాత పిచికారీ చేయాలి (లేదా)

☞3) 0.2 శాతం మెటలక్సిల్ + మాంకోజెబ్ (రిడోమిల్) (10 లీ. నీటికి 20 గ్రా) పిచికారీ చేయవచ్చును

నారుమడులలో లద్ధె పురుగు ఆశించే పరిస్థితులు ఉన్నందువలన ఇమామెక్టిన్ బెంజోయిట్ (ప్రొక్లైమ్) 5 గ్రా 10 లీ నీటికి పిచికారీ చేయాలి.

పొగాకు నారుమడి లో మరియు మొక్కలు నాటే ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు

☞1 . మెగ్నీషియం సల్ఫేట్ ం.4 % అంటే లీటరు నీటికి 4 గ్రా కలిపి క్యాన్ తో వారం వ్యవధి లో రెండుసార్లు పెట్టించాలి

☞2. నారుమడి లో పొటాషియం లోపం కూడా కనిపిస్తుంది. కాబట్టి 2 % పొటాషియం సల్ఫేట్ (1 లీటరు నీటికి 20 గ్రా) పిచికారీ చేసుకోవాలి

☞3. మొక్క నాటిన 10 రోజులకు కాన్ఫిడార్ లేదా అక్తారా పిచికారీ చేసుకోవాలి. చుట్టుపక్కల తెల్లదోమ వాలకుండా చేసి వైరస్ తెగులు నివారిస్తుంది.

☞4. ఇప్పుడు నారు తయారుగా ఉన్నది కావున నాట్లు వేసుకునే ముందు నల్లకాడ తెగులు వస్తుంది అనిపించే పొలంలో బ్లయెటాక్స్ నీళ్లు (20 గ్రా 10 లీటర్ల నీటికి) పోయాలి లేదా మొక్కనాటిన తరువాత స్ప్రేయర్ నాజిల్ తీసి కూడా పోయవచ్చును.